క్లుప్తంగా

దీపరెడ్డికి డాక్టరేట్



తిరుపతి సిటీ: ఎస్వీయూ హోమ్‌సైన్స్ విభాగపు విద్యార్థిని టి.దీపరెడ్డికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె ప్రొఫెసర్ కే.అనురాధ పర్యవేక్షణలో 'న్యూట్రీషియన్ స్టేటస్ అండ్ బిహేవియర్ ప్రాబ్లమ్స్ అమాంగ్ ప్రీ స్కూల్ చిల్డ్రన్ రిలేషన్ టూ సర్టన్ కాగ్నిటివ్ అండ్ పర్సనల్ వేరియబుర్స్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టూ చిల్డ్రన్స్ అటీషన్ డెఫిసిటీ హైపరాక్టీవ్ డిసార్డర్' అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

సుధాకర్ బాబుకు డాక్టరేట్



తిరుపతి సిటీ: ఎస్వీయూ మనోవిజ్ఞాన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సుధాకర్ బాబుకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన విశ్రాంత ఆచార్యులు లేబాక కుళ్లాయి రెడ్డి పర్యవేక్షణలో 'ఉన్నత పాఠశాల విద్యార్థులలో సాధన ప్రేరణపై అభిజ్ఞా శైలుల ప్రభావం, స్వీయ సామర్థ్యం' అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించండి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధ

తిరుపతి అర్బన్: తిరుపతి ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ జే.రాధ బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ క్రమంలో ఆయన మెడికల్ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచనలు చేశారు. చిన్న సమస్య అయినా వెంటనే అందుకు పరిష్కారం చూపించే దిశగా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఆమెతో పాటు పలువురు వైద్యులు ఉన్నారు.

గురుకులం పేరు నిలబెట్టాలి



గురుకులం విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి అర్బన్: గురుకులం పేరు నిలబెట్టేలా చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ వెంకటేశ్వర్ సూచనలు చేశారు. ఇటీవల విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ అభినదించారు. వారికి ప్రశాంసాపత్రంతో పాటు మెమెంటోను అందించారు. గురుకులంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డీసీఓ గీతను ఆదేశించారు.

పేదలను ఆదుకోవడానికే పెన్షన్లు



పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి తుడా: పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఉదయం కొర్లగుంట సంజయ్ గాంధీ కాలనీలోని రామాలయం వద్ద 8, 9 డివిజన్లకు సంబంధించిన లబ్ధిదా రుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందించారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

7న కన్యకా పరమేశ్వరి ఉత్సవం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అమ్మవారి ఆలయ కమిటీ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: కొత్తవీధిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 7వ తేదీన అమ్మవారి జయంతి ఉత్సవం అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్లు శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు పామిడి సత్యనారాయణ, దిండుకుర్తి నరసింహులు తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అమ్మవారి జయంతోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. 6వ తేదీ అమ్మవారి వస్త్రం, 7వ తేదీ ఆలయ అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ ఇంటి నుంచి అమ్మవారికి మంగళవాయిద్యాలతో సారెను తీసుకొచ్చి సమర్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కన్‌ఫ్యూజన్ సెమిస్టర్..



ఎస్వీయూనివర్సిటీ అధికారులు తీరు మారలేదు. పరీక్షల షెడ్యూల్ నిర్ణయించే క్రమంలో తీసుకోవలసిన కనీస నియమాలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. అసలు సెమిస్టర్ పరీక్షల సమయంలో ఏం జరుగుతోందో అర్థంకాక సతమతమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే నెలలో పలు పోటీ పరీక్షలు, ఎంట్రన్స్ టెస్ట్‌లను సైతం పరిగణనలోకి తీసుకోకుండా కళ్లు మూసుకుని డిగ్రీ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. అధికారులు నిర్లక్ష్యానికి విద్యార్థులు బలిపశువులగా మారుతున్నారు.

- మారని ఎస్వీయూ అధికారుల తీరు
- ఇప్పటికే మూడు పరీక్షలు వాయిదా
- అయోమయంగా డిగ్రీ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్
- నీట్ పరీక్ష నేపథ్యంలో ఆదివారం జరిగే పరీక్ష కేంద్రాల్లో స్వల్ప మార్పు
- మరోవైపు ప్రైవేట్ కళాశాలల్లో పెద్దఎత్తున మాస్‌కాపీయింగ్
- ఇప్పటికే పలువురు విద్యార్థుల డీబార్

తిరుపతి సిటీ: శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలు గత నెల 22 నుంచి ప్రారంభమవుతాయని అధికారులు అన్ని కళాశాలలకు షెడ్యూల్ పంపించారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు సమాయత్తమవుతున్న తరుణంలో వర్సిటీ అధికారులు హాల్‌టికెట్ల జారీలో గందరగోళం సృష్టించారు. అడ్రస్‌లు, విద్యార్థుల పేర్లతో పాటు ఒకే రోజున ఒకే సమయంలో రెండు పరీక్షల నిర్వహణతో తప్పుల తడకగా హాల్‌టికెట్లను విద్యార్థులకు అందజేశారు. దీంతో సాంకేతిక లోపం అంటూ ఏప్రిల్ 22, 23 తేదీల్లో జరగాల్సిన రెండు పరీక్షలను ఈనెల 12, 14వ తేదీలకు మార్పు చేస్తూ నూతన షెడ్యూల్‌తో హాల్‌టికెట్లను జారీ చేశారు. అలాగే ఏప్రిల్ 30న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నేపథ్యంలో ఆ రోజు జరగాల్సిన పరీక్షలను ఈనెల 15వ తేదీకి వాయిదా వేశారు. దీంతో పాటు నీట్ పరీక్ష ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఆ రోజు తిరుపతి కేంద్రంగా జరగనున్న డిగ్రీ పరీక్షల సెంటర్‌ను సర్దుబాటు చేస్తున్నామంటూ సమీపంలోని మరో కళాశాలలో నిర్వహించనున్నారు.

అంతటా భారీగా చూచీరాతలే..

ఎస్వీయూనివర్సిటీ పరిధిలో గందరగోళం నడుమ మొదలైన డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షల్లో ప్రైవేటు కళాశాలల్లో ఏర్పాటు చేసిన పలు పరీక్ష కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్ పెద్దఎత్తున జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తొలిరోజు జరిగిన పరీక్షల సమయంలో అధికారికంగా 22 మంది డీబార్ కాగా, మంగళవారం జరిగిన పరీక్షలో ఒకే కేంద్రంలో సుమారు 14 మంది మాస్‌కాపీయింగ్‌కు పాల్పడినట్లు సమాచారం. దీంతో అధికారులు సంబంధిత విద్యార్థులను డీబార్ చేస్తూ కళాశాల యాజమాన్యాన్ని మందలించినట్లు తెలుస్తోంది.

ఆదివారం పరీక్ష యథావిధిగా..



నీట్ పరీక్ష నేపథ్యంలో ఆదివారం జరిగే డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయి. ఇందులో సందేహం లేదు. కేవలం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల, పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరగనున్న ఆదివారం జరగనున్న పరీక్షలను సర్దుబాటులో భాగంగా పక్కన ఉన్న జూనియర్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాటు చేశాం. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నాం. పరీక్షలలో మాస్‌కాపీయింగ్‌కు తావులేదు. స్పెషల్ టీమ్ పరీక్షా కేంద్రాలను జల్లెడ పడుతోంది. తప్పు చేస్తే చర్యలు తప్పక తీసుకుంటాం.

– డాక్టర్ రాజామాణిక్యం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఎస్వీయూ

ఎండల్లో వాన హాయ్..





అసలే ఎండలు మండిపోతున్నాయి.. ఓవైపు భానుడి సెగ మరోవైపు ఉక్క పూతతో జనం అల్లాడుతున్నారు. ఈ తరుణంలో బుధవారం తిరుపతి నగరిపై వరుణ దేవుడు కరుణించాడు. తొలకరి చిరుజల్లులు పడడంతో నగరంలో చల్లదనం ఏర్పడింది. ఈ నేపథ్యంలో చిరుజల్లుల మధ్య గొడుగులు, జర్కిన్లు, చిరుజల్లుల్లో తడుస్తూ ద్విచక్ర వాహనాలపై గమ్యాలకు చేరుకున్నారు. చిరుజల్లుల్లో తడుస్తూ వెళ్తున్న వారి దృశ్యాలను సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ధ్యానంతో మానసికోల్లాసం



ధ్యానంపై శిక్షణ ఇచ్చిన గురువులను సత్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

తిరుపతి రూరల్ : మారుతున్న కాలానికి తగ్గట్టుగా మనిషి జీవితం ఉరకలు, పరుగులు మధ్య సాగుతోందని, మానసిక ప్రశాంతత లేకుండా జీవనం సాగిస్తుండడంతో అనేక రోగాల బారిన పడుతున్నట్లు స్విమ్స్ ఆస్పత్రి మాజీ డిప్యూటీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి అన్నారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున శ్రీలక్ష్మీ నరసింహ స్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం ద్వారా 41 రోజుల పాటు యోగా, ధ్యానంపై శిక్షణ అందించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం యోగా, ధ్యానం శిక్షకులతో పాటు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. అనంతరం ధ్యాన శిక్షకులుగా వచ్చిన రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రతాప్, హరినాథ్ బాబు, జయరాంరెడ్డి, లక్ష్మి ప్రసన్న, సునీత ధ్యానం వల్ల వారికి కలిగిన లాభాలను వివరిస్తూ తమ అనుభవాలను తెలియపరిచారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రామ్మూర్తి రెడ్డి, కుమార్ స్వామిరెడ్డి, తిరుమలరెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

పాకాల వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం

పాకాల : వైఎస్సార్‌సీపీ పాకాల మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

మండల కమిటీ అధ్యక్షుడు :	నంగా నరేష్‌రెడ్డి
ఉపాధ్యక్షులు :	సి.లోకనాథరెడ్డి, మద్దినేని యుగంధర్‌ప్రసాద్
ప్రధాన కార్యదర్శులు :	కె.మునిరత్నంరెడ్డి, ఎస్.మనోహర్‌రెడ్డి, మురళీరెడ్డి, ఎన్.వెంకటేష్
కార్యదర్శులు :	కె.మల్లికార్జున, కె.బాబురెడ్డి, ఎం.రమేష్, పి.గోపి, జి.అల్తాఫ్, జి.రాకేష్‌రెడ్డి, జి.సురేందర్‌రెడ్డి

గ్రామ కమిటీ అధ్యక్షులు..

పదిపుట్లబైలు –	ఎం.శ్రీనివాసులు
పేరసానిపల్లి –	రమేష్‌రెడ్డి
ఈ–పాలగుట్టపల్లి –	కె.సురేంద్ర
వల్లివేడు –	టి.మురళి
రమణయ్యగారిపల్లి –	పి.షబ్బీర్
మొగరాల –	నాజునీస
దామలచెరువు–	పి.రహింసాహెబ్
ఉప్పరపల్లి –	సి.జోతీశ్వర్‌రెడ్డి
చిన్నగోర్పాడు –	ఎన్.దిల్లీప్‌బాబు
పెద్దగోర్పాడు –	ఎస్.మణినాయుడు
పెద్దరామాపురం –	ఎన్.జయచంద్రరెడ్డి
గానుగపెంట –	బి.రవి
మద్దినాయనపల్లి –	ఎ.కీర్తిశేఖర్
పాకాల –	ఎస్.మునీర్
ఇరంగారిపల్లి –	పి.అశోక్
పంటపల్లి –	ఎ.దాము
సామిరెడ్డిపల్లి –	ఎస్.మహేష్‌రెడ్డి
బైనపల్లి –	కె.ఉదయ్
చెన్నుగారిపల్లి –	టి.పవన్‌కుమార్
లింగనపల్లి –	ఎస్.గణపతిరెడ్డి
కె.వడ్డేపల్లి –	ఎం.యశ్వంత్‌రెడ్డి
ఆదినపల్లి –	అనిల్‌చౌదరి
నేంద్రగుంట –	ఎస్.సతీష్‌రెడ్డి
గాదంకి –	ఎం.రెడ్డెప్పరెడ్డి

అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..

యువజన విభాగం –	గుండ్లూరి సురేష్
మహిళా విభాగం –	కె.వనజ
రైతు విభాగం –	పి.వేణుగోపాల్‌రెడ్డి
బీసీ సెల్ –	జి.మధు
ఎస్సీ సెల్ –	భానుమహేష్
ఎస్టీ సెల్ –	పి.సుబ్రమణ్యం
మైనారిటీ సెల్ –	ఎస్ఎ ఇమ్రాన్
స్టూడెంట్ వింగ్ –	కె.హరీష్
వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ –	పి.నరేష్
పంచాయతీరాజ్ వింగ్ –	బి.శ్రీరాములరెడ్డి
వలంటీర్ వింగ్ –	వి.గోపి
అంగన్‌వాడీ వింగ్ –	మాధవి
దివ్యాంగుల విభాగం –	ఎ.చంద్రమోహన్‌రెడ్డి
సాంస్కృతిర విభాగం –	పి.లోకనాథం
ఆర్టీఐ విభాగం –	పి.సుధాకర్
వాణిజ్య విభాగం –	పి.సేతుకుమార్‌రెడ్డి
క్రిస్టియన్ మైనారిటీ విభాగం –	ఈకే నిత్యానంద
సోషల్ మీడియా –	సద్దాం
పబ్లిసిటీ వింగ్ –	జి.హేమంత్

నోటీస్ బోర్డు

- తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా వాచీల వేలం నిర్వహణ
- ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్‌కు పాత పెన్షన్ అమలుకు వినతిపత్రం సమర్పణ
- తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారుకి సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం
- రామానుజాచార్యుల అవతార మహోత్సవాల్లో భాగంగా అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు సాహితీ సదస్సు, అనంతరం భక్తి సంగీత కచేరి
- మేడే వేడుకల్లో భాగంగా యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు కర్రసాము, క్లాసికల్ డ్యాన్స్ శిక్షణా తరగతులు
- శ్రీదేవి కాంప్లెక్స్‌లోని ఏపీఎంఎఫ్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ సమావేశం.

తిప్పారెడ్డికి సత్కారం



తిప్పారెడ్డిని జ్ఞాపికతో సత్కరిస్తున్న నారాయణ గౌడ్

తిరుపతి కల్చరల్: తమిళనాడులోని భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లా విభాగంలో పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించిన డాక్టరేట్ పొందిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లా ఇనిస్టిట్యూట్ అధినేత తిప్పారెడ్డిని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణగౌడ్ తిప్పారెడ్డిని న్యాయ కళాశాలలో కలిసి జ్ఞాపికతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నారాయణగౌడ్ మాట్లాడుతూ స్నేహశీలి, పేద బడుగు, బలహీన విద్యార్థుల ఆశాజ్యోతి తిప్పారెడ్డి డాక్టరేట్ అందుకోవడం హర్షణీయమని కొనియాడారు.

తాత్వికవేత్త రామానుజులు





సాహితీ సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కేటీవీ రాఘవన్, హరికథ గానం చేస్తున్న వెంకటేశ్వర్లు

తిరుపతి కల్చరల్: శ్రీవైష్ణవాన్ని, అష్టాక్షరి మంత్రంలోని అర్థాన్ని, సామాన్యులకు మోక్ష మార్గాన్ని ఉపదేశించి ఈ సహస్రాబ్దిలోనే గొప్ప తాత్వికవేత్తగా, సామాజిక సంస్కర్తగా రామానుజాచార్యులు నిలిచిపోయారని డాక్టర్ కేటీవీ రాఘవన్ ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో చేపట్టిన రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు గురువారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల అధ్యాపకుడు వెంకటేశ్వర్లు ప్రదర్శించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పెన్షన్ మార్చ్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏపీసీపీఎస్ఈఏ నేతలు

తిరుపతి కల్చరల్: రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర లక్షలకుపైగా ఉన్న సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ మార్చ్ నిర్వహించనున్నట్లు ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ పఠాన్ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పదే పదే విన్నవిస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి రాగానే అక్రమ కేసులు ఎత్తి వేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవడమే లక్ష్యంగా కార్యాచరణలో భాగంగా తొలుత శుక్రవారం చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు, 3వ తేదీ తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కలిసి తాము వినతి పత్రం సమర్పించి తమ డిమాండ్‌ను పరిష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏపీసీపీఎస్ ఈఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామాంజనేయులు యాదవ్, సహాధ్యక్షుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చంద్రగిరి: మండల పరిధిలోని ఏ.రంగంపేటలో గంగజాతరను వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఎగువ గంగమ్మ, దిగువ గంగమ్మలను బుధవారం రాత్రి గ్రామస్తులు కొలువుదీర్చారు. అనంతరం గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ మహిళలు అమ్మవార్లకు సామూహికంగా అంబళ్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాలను గ్రామంలో ఊరేగించి నిమజ్జనం చేశారు.

టీ షర్టులు పంపిణీ



టీ షర్టులు, పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: మే డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షుడు మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం కూరగాయల మార్కెట్ ఎదురుగా నిర్వహించిన మే డే వేడుకల సందర్భంగా సుమారు వందిమంది కార్మికులకు టీ షర్టులు, పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం

తిరుపతి కల్చరల్: బాలాజీ టూవీలర్స్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో భాగంగా గురువారం యూత్ హాస్టల్ వద్ద 60 కార్మికులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నేతలు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీధర్ వర్మ పాల్గొని ప్రసంగించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, వ్యవస్థాపకుడు ఎస్ఆర్ బాషా, అసోసియేషన్ కార్యదర్శి వీఎస్.హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు చందు, సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తే ఉద్యమమే

- ఘనంగా మే డే వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన ఎర్రజెండా





నగరంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపడుతున్న కార్మికులు, జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నేతలు

తిరుపతి సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని.. పనిదినాలను పెంచితే ఉద్యమం తప్పదని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్ హెచ్చరించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎస్వీయూ ప్రకాశం భవన్ వద్ద సీఐటీయూ జెండాను కార్మికులతో కలసి ఆవిష్కరించారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న 8 గంటల పనిదినాలను 12 గంటలు చేసేందుకు ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మురగయ్య, సీఐటీయూ నేత జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, యూనివర్సిటీల ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కో కన్వీనర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో...

ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో జరిగిన మేడే వేడుకలలో సీఐటీయూ నాయకులు కందారపు మురళి పాల్గొని జెండా ఆవిష్కరించారు. యూనియన్ నేతలు పాల్గొన్నారు.

ఈఎస్ఐలో..

తిరుపతి తుడా: స్థానిక ఆర్‌సీ రోడ్డులోని కార్మిక రాజ్య బీమా ఆస్పత్రి ఆవరణలో గురువారం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు ఎర్రజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీధర్, పద్మావతి, శివ మహేశ్వర, నర్సింగ్ సూపరింటెండెంట్ అమ్ములు, హెడ్ నర్సులు, యూనియన్, ఏఐటీయూసీ నేతలు పాల్గొన్నారు.

ఎస్వీ వైద్య కళాశాలలో..

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్వీ మెడికల్ కళాశాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓ జేఏసీ చైర్మన్ సిరిమామిళ్ల సురేష్ బాబు జిల్లా అధ్యక్షుడు వీరకిరణ్, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల : మండల కేంద్రంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం బాలాజీ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చంద్రగిరి: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తిరుచానూరు ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. తిరుచానూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా ఏటీఎం ఆటో స్టాండ్, అన్నదాన సత్రం దగ్గరలోని ఆటోస్టాండ్ వద్ద ఆయన జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దాం

తిరుపతి కల్చరల్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని వామపక్షాలు, అనుబంధ సంఘాలు, వివిధ రంగాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ కూడళ్లలో జెండా ఆవిష్కరించారు. ఎర్రజెండాలతో నగర వీధులలో కార్మికులతో ర్యాలీలు చేపడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ ప్రదర్శనలు చేశారు.



రుయాలో మేడే వేడుకలు

మేడే స్ఫూర్తితో హక్కులు సాధిద్దాం

తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లకుప్పం శేఖర్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ నేతలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రుయాలో

తిరుపతి తుడా: స్థానిక రుయా ఆసుపత్రిలో గురువారం కార్మికులు, వైద్యాధికారులు,వైద్యులు ఎర్రజెండా ఎగురవేసి మేడే వేడుకలు నిర్వహించారు.